క్లుప్తంగా

సమాజ సేవ చేయడంలో తృప్తి

● టీపీసీసీ కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి



వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న జనగాం ఉపేందర్‌రెడ్డి

ఆలేరురూరల్ : సమాజానికి సేవ చేయడంలో ఎంతో తృప్తి ఉంటుందని టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం జనగాం సుశీలదేవి, నర్సింహారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తన సొంత ఖర్చులు రూ.2లక్షలతో హైదరాబాద్ లోని ఓజోన్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామస్తుల కోసం ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 300 మందికి షుగర్, బీపీతో పాటు వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీపాల్‌రెడ్డి, శంకరయ్య, వైఎస్ ఎంపీపీ లావణ్యవెంకటేష్, కాంగ్రెస్ నాయకులు దీపిక, దశరథ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



హర్షవర్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

చౌటుప్పల్ : రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డిని మండలంలోని పలువురు ఉపాధ్యాయులు శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రేగట్టె రాజిరెడ్డి, మోటె సత్తయ్య, బీమిడి ఉపేందర్‌జీ, కోమటిరెడ్డి మాధవరెడ్డి, ప్రియాంక, కీర్తి, వినోద, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

ఉద్యమకారులంతా కాంగ్రెస్ వైపు రావాలి



మాజీ జెడ్పీటీసీ కృష్ణారెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట : తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన నాయకులంతా కాంగ్రెస్ వైపు రావాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం పట్టణంలో బొమ్మలరామారం మాజీ జెడ్పీటీసీ, తెలంగాణ ఉద్యమకారుడు మర్రి కృష్ణారెడ్డి, పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య వారికి పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అప్పుడు ఉద్యమకారులకు ప్రత్యేక స్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, బొమ్మలరామారం, యాదగిరిగుట్ట పట్టణ నాయకులు పాల్గొన్నారు.


నిరంతర పర్యవేక్షణ ఉండాలి



నిమజ్జన స్థలాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ

బీబీనగర్ : మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కనే గల పెద్ద చెరువు వద్ద వినాయక నిమజ్జనం సందర్భంగా నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఏసీపీ వెంకట్‌రెడ్డి సూచించారు. శనివారం పెద్ద చెరువు వద్ద నిమజ్జన స్థలాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం చేయడానికి జాతీయ రహదారి పక్కనే పెద్ద చెరువు అనుకూలంగా ఉండడంతో పెద్ద ఎత్తున విగ్రహాలు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. ఆయన వెంట ఎస్‌ఐ యుగంధర్, ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, డీటీ సోమేశ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి

రామన్నపేట : అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక కళాశాలలో సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్)పై నిర్వహించిన అవగాహన సదస్సును ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రజలు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ యాదగిరి, అధ్యాపకులు ఇందిర, శ్రీకాంత్, రమాదేవి పాల్గొన్నారు.

మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలి

చౌటుప్పల్ : పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని దివీస్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ జి.హేమంత్, దివీస్ జీఎం పెండ్యాల సుధాకర్, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య అన్నారు. శనివారం మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామంతో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముద్దం సుమిత్రసత్తయ్య, మేనేజర్ వీరయ్య, కె.శివప్రసాద్, వెంకటరాజు, తదితరులు ఉన్నారు.

మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని మల్లికార్జున హైస్కూల్ కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని పాఠశాలలో విద్యార్థులకు మట్టి వినాయకుల ప్రాముఖ్యతను వివరించారు.

మోత్కూరు : మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి కోరారు. శనివారం మోత్కూరు మండలం కేంద్రంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు లెంకల సుజాత, కోఆప్షన్ సభ్యుడుఆనందమ్మ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని ఎంపీడీఓ బాలశంకర్ అన్నారు. శనివారం పట్టణంలోని శాంతినికేతన్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు తయారు చేసిన మట్టి వినాయకులను ప్రభుత్వ



మోత్కూర్ : మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ సావిత్రి

కార్యాలయాలలో అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎడ్ల తిరుమల్‌రెడ్డి, హెచ్‌ఎం కె.దామోదర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో..

పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విద్యార్థులు మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేశారు. అనంతరం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ వంగూరి పాండు, ప్రిన్సిపల్ విశ్వనాథం, స్వాతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజాపేట : మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షించాలని హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నెమిల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేసి ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బగ్గారెడ్డి, హసనొద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

భువనగిరి : గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ అమరేందర్ అన్నారు. శనివారం పట్టణంలోని



భూదాన్‌పోచంపల్లి : మట్టి విగ్రహాలను తయారు చేసిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు

ఆర్డీఓ కార్యాలయంలో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతలకు అఘాతం కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈనెల 18నే వినాయక చవితి జరుపుకోవాలి

భువనగిరి : ఈనెల 18న వినాయక చవితి, 27న నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు పట్నం కపిల్ అన్నారు. శనివారం పట్టణంలో గణేష్ ఉత్సవ కమిటీతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఉత్సవ సమితి సభ్యులు రాళ్లబంది కృష్ణాచారి, గోలికార్ కిషన్, కొండల్, సతీష్ పాల్గొన్నారు.

మండపాలకు అనుమతులు తీసుకోవాలి

అడ్డగూడూరు : మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించనున్న వినాయక విగ్రహాల మండపాలకు ఆన్‌లైన్‌లో అనుమతులు తీసుకోవాలని స్థానిక ఎస్‌ఐ డి.నాగరాజు శనివారం తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్యే గొంగిడి సునీత

ఆలేరురూరల్ : ప్రజాదర్బార్‌లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే గొంగిడి సునీత తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, కుండె సంపత్, పత్తి వెంకటేష్, బాలస్వామి, పూల శ్రవణ్, నాయకులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో ఉండాలి..

ప్రతి విద్యార్థి నిరంతరం ఆత్మవిశ్వాసంతో ఉండాలని ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దీనశరణ్య



వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత

స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెరిట్ అవార్డ్స్ కేరీర్ గైడెన్స్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కళాశాల నూతన భవన నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతీప్రవీణ్, ప్రిన్సిపల్ ప్రభాకర్, చింతల సాయిబాబ, శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో పెరిగిన ప్రజల ఆత్మగౌరవం

● ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ అన్నివిధాల అభివృద్ధి చెందడంతో పాటు ప్రజల ఆత్మగౌరవం పెరిగిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం మండలంలోని ఉత్తటూరు గ్రామానికి చెందిన పలువురు యువకులు నార్కట్‌పల్లిలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు, గౌరవం ఉంటుందన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, సర్పంచ్ కోళ్ల స్వామి, కోళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమం

● ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు : తెలంగాణలో సీఎంగా కేసీఆర్‌ను మూడోసారి గెలిపిస్తేనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో రూ.9.50లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఏకులం, మతం, వర్గాన్ని వదిలిపెట్టకుండా రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ పాలన చేస్తున్నారని అన్నారు. మున్సిపల్ కేంద్రంలో ప్రధాన రోడ్డు వెడల్పు పనులకు రూ.4 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి భువనగిరి రోడ్డులో 5కి.మీ వరకు డబుల్ బీటీ పనులకు రూ.5.50కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. అనంతరం 12వ వార్డుకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్



ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మార్కెట్ మాజీ చైర్మన్లు కె.యాకూబ్‌రెడ్డి, మేఘారెడ్డి, కౌన్సిలర్లు కారుపోతుల శిరీష, బి.కళ్యాణ్‌చక్రవర్తి, మలిపెద్ది రజిత, లెంకల సుజాత, కుమారస్వామి, వనం స్వామి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు దాసరి తిరుమలేష్, మర్రి అనిల్, రమేష్, లక్ష్మీనర్సింహారెడ్డి, విక్రాంత్ పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి




మాట్లాడుతున్న మారుతిదేవీ

భువనగిరి : గుండెకు సంబంధించిన వ్యాధులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి మారుతి దేవీ అన్నారు. శనివారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదుల సంఘం, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో యశోద ఆస్పత్రి హైదరాబాద్ వారిచే గుండెకు సంబంధించి వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం యశోద ఆస్పత్రి ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ గిరిధర్ హరిప్రసాద్ గుండె సంబంధిత వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి మురళీమోహన్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్‌రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కవిత, డాక్టర్ రాపోలు వెంకటాద్రి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు నాగారం అంజయ్య, కార్యదర్శి రాజశేఖర్, అదనపు జిల్లా కోర్టు పీపీ దామోదర్, కేశవరెడ్డి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

రాజాపేట : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఐదు మండలాలకు సంబంధించిన పలు పార్టీల అఖిలపక్షం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఎమ్మెల్యే సునీత నిలుపుకోవాలన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు నీలం వెంకటస్వామి, కన్వీనర్ పసుపునూరి వీరేషం, కో కన్వీనర్ మొరిగాడి చంద్రశేఖర్, నాయకులు బెజాడి కుమార్, సలీమ్, అడవయ్య, కుమర్, పద్మ, సుదర్శన్, రవి, రేగు శ్రీశైలం, బండి సిద్దులు, జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఉప్పల రమేష్, నాయకులు మహిపాల్, యూసూబ్, మల్లేశం, శంకర్, తదితరులు ఉన్నారు.



రాజాపేట : ధర్నా చేస్తున్న ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సభ్యులు

యాదగిరిగుట్ట రూరల్ : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డివిజన్ సాధన కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎదుట వారు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, బీమగాని రాములు, కన్వీనర్ వీరేశం, చంద్రశేఖర్, బేజాడి కుమార్, వెంకటస్వామి, సలీం, అడవయ్య, కుమార్, పద్మ, సుదర్శన్, రవి పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధిలో నంబర్ వన్

యాదగిరిగుట్ట : దేశంలోనే తెలంగాణ అభివృద్ధిలో నంబర్ వన్‌గా దూసుకుపోతోందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పెద్దకందుకూర్‌కు చెందిన సుమారు 300 మంది వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఆలేరు సత్తాను చాటి మరోసారి గొంగిడి సునీతను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, రైతు బంధు అధ్యక్షులు మచ్చ ముత్యాలు, పాల సంఘం చైర్మన్ కేతావత్ ఉపేందర్‌నాయక్, ఉపసర్పంచ్ ముచ్చ లక్ష్మీనారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు సీస రమేష్‌గౌడ్, యూత్ అధ్యక్షులు లింగస్వామి, మాజీ అధ్యక్షులు వట్టిపల్లి రాజుగౌడ్, మండల కార్యదర్శి గుండ్లపల్లి నర్సింహగౌడ్, రమేష్, సీస నర్సింహులు, మల్లేష్ తదితరులున్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



పోలీసు వాహనం అడ్డుకుంటున్న అంగన్‌వాడీలు

భువనగిరిటౌన్ : అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అంగన్‌వాడీ యూనియన్ నాయకులు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట శనివారం అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహిస్తున్న నిరసనలో భాగంగా పోలీసులు వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రామకుమారి, నాయకులు శ్యామల, సునంద, పద్మ, శోభ, రుక్మిణి, లక్ష్మి, అంజమ్మ, జయమ్మ, భువనేశ్వరి, చిట్టెమ్మ ఉన్నారు.

బాధ్యతతోనే విద్యార్థుల పురోగతి

మోత్కూరు : విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపకుల సమష్టి కృషితోనే విద్యార్థుల పురోగతి సాధ్యమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.ప్రభాజస్టిస్ అన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన విద్యార్థి తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ కీలకమైనందున కళాశాలలో ఉపాధ్యాయులు చేసే బోధనతో పాటు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించేందుకు కేర్ టేకర్ వ్యవస్థ కళాశాలలో అమలు చేస్తున్నట్లు వివరించారు. సమావేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కడారు నరసింహారెడ్డి, లెక్చరర్లు బి.వెంకటరెడ్డి, లింగస్వామి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభా జస్టిస్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం గొప్పది

గుండాల : పేద ప్రజల హక్కుల కోసం జరిగిన సాయుధ రైతాంగ పోరాటం గొప్పదని పలువురు నాయకులు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను పురస్కరించుకొని శనివారం మండలంలోని సుద్దాల, మరిపడిగ, అనంతారం, తుర్కలశాపురం గ్రామాల్లో అమరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. సుద్దాల గ్రామంలో హన్మంతు స్థూపానికి సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు జెండా ఆవిష్కరించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్, వామపక్షాల నాయకులు ఆదిసాయిలు, హరిశ్చంద్ర, రామచంద్రయ్య, ఎం.బాలరాజు, మద్దెపురం రాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను శనివారం సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడారు. కార్యక్రమంలో సత్యరాజయ్య, జూకంటి పౌల్, తులసయ్య, గణేష్, మొరిగాడి రమేష్, రాజు, నర్సయ్య పాల్గొన్నారు.

మహిళలతో గెరిల్లా దళం

ఆలేరురూరల్ : తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి, భుక్తి వెట్టిచాకిరి విముక్తి కోసం మండలంలోని కొలనుపాక, పటేల్‌గూడెం, శ్రీనివాస్‌పురం గ్రామాలు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక భూమిక పోషించాయి. నైజాంను ఎదిరించిన వారిలో కొలనుపాక గ్రామానికి చెందిన ఆరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి తమ బిడ్డను పురిట్లోనే వదిలి సాయుధ పోరాటాలు చేశారు. కమలాదేవి మహిళలకు శిక్షణ ఇచ్చి గెరిల్లాదళం ఏర్పాటు చేశారు. 1952లో జరిగిన ఎన్నికల్లో సీపీఐ తరుపున ఆలేరు నుంచి మూడు సార్లు కమలాదేవి ఎమ్మెల్యేగా గెలిచారు. పోరాట వీరులైన ఆరుట్ల రాంచంద్రారెడ్డి, కమలాదేవి, కట్కూరి సుశీలదేవి, రామచంద్రారెడ్డి, ఏసిరెడ్డి నరసింహారెడ్డి, బొమ్మకంటి లక్ష్మీనర్సయ్య, గ్యార బాలయ్య, ఎ.రాములు, కొండం నర్సిరెడ్డి, భద్రారెడ్డి, సిద్దయ్య, బొప్పిడి శివారెడ్డి, రెడ్ల పుల్లయ్య, పూసలోజు వీరయ్య, చిన్న సాయిలు, ఎలగందుల లక్ష్మీనర్సయ్య, అబ్బయ్య, దూసరి సత్తయ్య రజాకార్ల సైన్యానికి ఎదురు తిరిగి అశువులుబాసారు.

సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే

మోత్కూరు : భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నాడు సాగిన రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూ



గుండాల : అమరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రీరాములు

నిస్టులేనని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని పాలడుగులో అమరవీరుల స్మారక స్థూపం వద్ద శనివారం ఎర్ర జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయాలను సాధించాలి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులుబాసిన అమరుల ఆశయ సాధన కోసం పోరాడాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామంలో అమరవీరుల స్థూపాల వద్ద శనివారం ఆయన నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పైళ్ల యాదిరెడ్డి, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేష్, నాయకులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే దోపిడీకి విముక్తి

భూదాన్‌పోచంపల్లి : కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన అనేక పోరాటాల ఫలితంగానే ప్రజలకు దోపిడీ, పీడనల నుంచి విముక్తి కలిగిందని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కోట రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు అన్నారు. శనివారం పట్టణంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు, జంగయ్య, కలుకూరి భిక్షపతి పాల్గొన్నారు.

వలిగొండ : కార్మికుల హక్కుల సాధనకు పోరాటం



రాజాపేట : సమావేశంలో మాట్లాడుతున్న చెరుపల్లి సీతారాములు

చేయడానికి సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బోడ సుదర్శన్ అన్నారు. శనివారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ఆరూర్‌లో అమరవీరుల స్మారక స్థూపాల వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, మహేశ్, అంజయ్య పాల్గొన్నారు.

పోరాట చరిత్రను వక్రీకరించే కుట్ర

రాజాపేట : భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం వీరోచితంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు ఆరోపించారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని రేణికుంటలో అమరుడు చింతలపురి రాంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, కార్యదర్శివర్గ సభ్యుడు మంగ నర్సింహులు, మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యుడు పోశెట్టి, మండల కార్యదర్శి శ్రీను నాయకులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య అన్నారు. శనివారం మండలంలోని కాచారం, ధర్మారెడ్డిగూడెం గ్రామాల్లో స్వాతంత్ర్య సమరయోధుల స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నిరంకుశ నైజాంను తరిమింది కమ్యూనిస్టులు

రామన్నపేట : నిరంకుశ నైజామును తరిమికొట్టిన ఘనత కమ్యూనిస్టులదే అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.

సంక్షిప్త సమాచారం

నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కానుగుల వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా బొమ్మిడి సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గోశిక లక్ష్మయ్య, సంయుక్త కార్యదర్శిగా తొర్పునూరి కృష్ణ, కోశాధికారిగా తడక నర్సింహ, గౌరవ సలహాదారుగా బీమిడి మోహన్‌రెడ్డి, సభ్యులు శ్రీనాథ్, అంజయ్య, లక్ష్మీనారాయణ, వసంత, వాహెద్ ఎన్నికయ్యారు.

అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం

చౌటుప్పల్ : పట్టణంలోని ట్రినిటీ హైస్కూల్‌లో శనివారం అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పర్యావరణ సామాజిక ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో శ్యామల నాగసేనరెడ్డి, ట్రినిటీ స్కూల్ చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, సత్యనారాయణ ఉన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ల బహూకరణ

వలిగొండ : మండలంలోని వర్కట్‌పల్లి గ్రామానికి చెందిన బాణాల వాసుదేవరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు బాణాల శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి శనివారం స్థానిక ప్రభుత్వ పాఠశాలకు 2 కంప్యూటర్లు బహూకరించారు. కార్యక్రమంలో మీసాల శేఖర్, హనీఫ్ అహ్మద్, మీసాల కృష్ణ, మహేష్, స్వప్న, శ్రీనివాస్, సమీనా తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

సంస్థాన్ నారాయణపురం : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కృష్ణకు అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నీళ్ల పుష్పలత, చింతకింది చంద్రమ్మ, అమృతమ్మ, అరుణ, స్వరూప తదితరులున్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

రామన్నపేట : వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఎన్నారంలో జరిగిన పార్టీ బూత్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొండూరు శంకర్, సర్పంచ్ మెట్టు మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ఏనుగు పుష్పావెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ పలుసం భిక్షం, నాయకులు బందెల రాములు, బొక్క మాధవరెడ్డి, మల్లేశం, సుధీర్‌బాబు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాలను తీర్చిదిద్దాలి

ఆత్మకూరు(ఎం) : గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలను క్రీడాకారులు ఆడుకునేందుకు అనుగుణంగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ బండారు యాదగిరి అన్నారు. శనివారం ఆత్మకూర్(ఎం) మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎంపీఓ పద్మావతి, ఏపీఓ రమేష్ ఉన్నారు.

విద్యార్థినికి సన్మానం

గుండాల : మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని అండెం కరుణశ్రీ జిల్లా స్థాయిలో జూమ్ ద్వారా నిర్వహించిన సైన్స్ సెమినార్‌లో జిల్లా ప్రథమ బహుమతి సాధించింది. దీంతో శనివారం ఉపాధ్యాయులు విద్యార్థిని, గైడ్ టీచర్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఐతరాజు గిరివర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాసరచన, ముగ్గుల పోటీలు

మోత్కూరు : ఇండియన్ స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మహిళా సంఘాల సభ్యులకు ముగ్గుల పోటీలను, స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లిష్ మీడియం విద్యార్థులకు డోర్ టూ డోర్ గార్బేజ్ కలెక్షన్ అండ్ హోం కంపోస్టింగ్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, సిబ్బంది శ్రవణ్‌కుమార్, జ్యోతి, ఎడ్ల శ్రీకాంత్, నర్సింహాచారి పాల్గొన్నారు.

స్నేహితుడికి రూ.55వేల ఆర్థికసాయం

మోత్కూరు : అనారోగ్యం భారిన పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న స్నేహితునికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. మోత్కూరు ఉన్నత పాఠశాల 2002- 2003 ఎస్ఎస్సీ బ్యాచ్‌కు చెందిన బోయిని హరీష్ కిడ్నీ సంబంధిత సమస్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. చిన్ననాటి స్నేహితులు సేకరించిన రూ.55 ఆర్థిక సాయాన్ని శనివారం హరీష్‌కు అందజేశారు.

ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా నరేందర్ నియామకం

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన ఆవుల నరేందర్‌ను ఆత్మ కమిటీ జిల్లా డైరెక్టర్‌గా నియామకం చేశారు. శనివారం భువనగిరి మండలంలోని మాసాయికుంట రైతు వేదికలో జరిగిన బ్లాక్ ఫార్మర్స్ ఎంక్వయిరీ కమిటీ చైర్మన్ కందాల సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన, వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు దేవ్‌సింగ్ సమక్షంలో నరేందర్‌ను నియామకం చేస్తూ తీర్మానం చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత విద్య

మోత్కూరు : ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నత విద్య అందుతుందని ఆంధ్ర సారస్వత పరిషత్ ఓరియంటల్ పీజీ కళాశాల విశ్రాంత ప్రధాన ఆచార్యులు మోత్కూరు నరహరి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం పాఠశాలలో ఆ పాఠశాలలో పనిచేసిన పూర్వ ఉపాధ్యాయులతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ, విశ్రాంత ఉపాధ్యాయుడు సూరోజు తిరుపతయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు విశ్రాంత ఉపాధ్యాయుడు సూరోజు భాస్కరాచారి, విశ్రాంత సీడీపీఓ యాదలక్ష్మి ఆధ్వర్యంలో గురు పూజోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మోత్కూరు సంయుక్త, డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురిని సన్మానించారు.

కొనసాగుతున్న దీక్ష

భువనగిరిటౌన్ : పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం 16వ రోజు కొనసాగింది.

మాసాయిపేటలో వెటర్నరీ క్యాంపు

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మాసాయిపేట గ్రామంలో హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో వెటర్నరీ క్యాంపును శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో హెరిటేజ్ అధికారులు నర్సింగరావు, మహేందర్‌రెడ్డి, డాక్టర్లు శ్రీనునాయక్, శివరామక్రిష్ణ, అనిత, సర్పంచ్ వంటేరు సువర్ణ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.